సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 14 । సెప్టెంబర్ । 2025



ఇరుపక్షాలకు ప్రయోజనం

లోక్‌అదాలత్‌ ద్వారా కేసులు పరిష్కరించుకోవడం ఇరుపక్షాలకు ప్రయోజనం చేకూరుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్‌ చెప్పారు. -8లో



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.1,12,,950
22 క్యారెట్లు ఆర్నమెంట్ (గ్రా)	రూ.10,190
3శాతం జీఎస్టీతో	రూ.10,496
సవర (8 గ్రా)	రూ.83,968

గరిష్టం/కనిష్టం 29.6 /27.0

వాతావరణం

జిల్లాలో ఆదివారం అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది. శనివారం గాలిలో తేమ 81 శాతంగా నమోదైంది.

న్యూస్‌రీల్‌

పెన్నాకు వరద జలాలు విడుదల నేడు

సోమశిల: సోమశిల జలాశయం నిండుకుండలా మారడం, ఎగువ నుంచి వరద జలాలు కొనసాగుతుండడంతో ఆదివారం నుంచి దిగువ పెన్నాకు విడుదల చేస్తున్నట్లు జలాశయం ఈఈ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జలాశయం పూర్తి సామర్థ్యం 78 టీఎంసీలు కాగా ప్రస్తుతం నీటిమట్టం 73.130 టీఎంసీలకు చేరుకుంది. పైతట్టు ప్రాంతాల నుంచి జలాశయానికి వచ్చే వరద నీటిని నిల్వ ఉంచే అవకాశం లేనందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్రస్ట్‌ గేట్ల నుంచి పెన్నాడెల్టాకు నీటిని విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ప్రస్తుతం జలాశయం నుంచి పవర్‌ టర్నల్‌ ద్వారా పెన్నా డెల్టాకు 2,650, ఉత్తర కాలువకు 400, కండలేరుకు 10 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు.

శ్రీవారి దర్శనానికి 15 గంటలు

తిరుమల: తిరుమలలో శనివారం భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోయాయి. క్యూలైన్‌ కృష్ణతేజ అతిథి గృహం వద్దకు చేరుకుంది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 69,842 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 28,234 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామి వారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.18 కోట్లు సమర్పించారు. టైం స్లాట్‌ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనం లభిస్తోంది. దర్శన టికెట్లు లేని భక్తులకు 15 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన వారికి 3 గంటల్లో దర్శనం లభిస్తోంది. ఇదిలా ఉంటే సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు నిర్దేశించిన సమయానికి క్యూలోకి వెళ్లాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

ఎస్పీగా అజిత వేజెండ్ల

- తొలి మహిళా పోలీసు బాస్‌



నూతన ఎస్పీ అజిత వేజెండ్ల

నెల్లూరు (క్రైమ్‌): జిల్లా ఎస్పీగా అజిత వేజెండ్లను నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్‌ను బదిలీ చేసి ఆయన స్థానంలో విశాఖపట్నం డీసీపీ (లా అండ్‌ ఆర్డర్‌)గా పని చేస్తున్న అజిత వేజెండ్లను నియమించారు. అజిత వేజెండ్లది గుంటూరు జిల్లా తెనాలి. ఆమె తల్లిదండ్రులు ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడడంతో అక్కడి సెయింట్‌ ఆన్స్‌ పాఠశాలలో ప్రాథమిక స్థాయి నుంచి పదో తరగతి వరకు విద్యాభ్యాసం చేశారు. నెల్లూరు నారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్‌, మద్రాస్‌ ఐఐటీలో మెకానికల్‌ ఇంజినీరింగ్‌ను పూర్తి చేశారు. యూఎస్‌లో ఎంఎస్‌ ఫైనాన్స్‌ కోర్సు పూర్తి చేసి అక్కడే కొంత కాలం ఉద్యోగం చేశారు. అయితే సివిల్స్‌పై మక్కువతో తిరిగి స్వదేశానికి వచ్చారు. హైదరాబాద్‌ సెంట్రల్‌ యూనివర్సిటీలో ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ చేస్తూ సివిల్స్‌ రాసి 2015లో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. శిక్షణ అనంతరం రంపచోడవరం ఓ ఎస్డీగా పనిచేశారు. అనంతపురం, మంగళగిరి బెటాలియన్‌ కమాండెంట్‌గా, విజయవాడ, విశాఖపట్నంలో డీసీపీగా, గుంతకల్‌ రైల్వే ఎస్పీగా పనిచేశారు. ఆమె భర్త రాహుల్‌దేవ్‌ సింగ్‌ సైతం 2015 ఐపీఎస్‌ అధికారి. ఆయన ప్రస్తుతం విజయవాడ రైల్వే ఎస్పీగా పనిచేస్తున్నారు. జిల్లాలో తొలి మహిళా ఎస్పీగా ఆమె చరిత్ర రికార్డుల్లో ఎక్కారు. ఆమె నేడో, రేపో బాధ్యతలు స్వీకరించనున్నారు.

14 నెలల పాటు

బదిలీపై వెళుతున్న కృష్ణకాంత్‌ గతేడాది జూలైలో జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. 14 నెలల పాటు జిల్లాలో పనిచేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేశారు. అయితే ప్రస్తుతానికి కృష్ణకాంత్‌కు పోస్టింగ్‌ వేయలేదు. రిలీవ్‌ అయ్యాక పోలీస్‌ హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్టు చేసుకోవాల్సి ఉంటుంది.

పత్రికా స్వేచ్ఛపై దాడి



ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పాలకులు చేసే తప్పులు, పొరపాట్లను ప్రజలకు చేరవేయడంలో పత్రికలది ప్రధానపాత్ర. ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికలు కీలకపాత్ర పోషిస్తాయి. ప్రభుత్వ అవినీతిని, పాలనా వైఫల్యాలను ప్రశ్నిస్తూ ప్రజలకు వాస్తవాలను చేరవేస్తుందనే అక్కసుతో 'సాక్షి'పై కక్ష సాధింపునకు దిగడం సరైన విధానం కాదు. 'సాక్షి' ఎడిటర్, విలేకరులపై అక్రమంగా కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేసి వాస్తవాలను బయటకు రాకుండా చేయాలనే కుట్రను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడమే. దేశంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా కూటమి ప్రభుత్వం పత్రికలపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యంలో సరైన విధానం కాదు. ప్రభుత్వ పెద్దలు 'సాక్షి' పత్రిక, సిబ్బందిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి.

– బుర్రా మధుసూదన్‌ యాదవ్‌, మాజీ ఎమ్మెల్యే



పత్రికపై కేసులు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్త సంస్కృతికి తెరతీసింది. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా, ప్రభుత్వాల దుర్నీతి పాలనను ఎత్తి చూపుతూ రాసే కథనాలపై పత్రిక ఎడిటర్, విలేకరులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసేలా కూటమి ప్రభుత్వం వ్యతిరేక విధానాలు అనుసరిస్తుంది. ఫోర్త్‌ ఎస్టేట్‌ అయిన మీడియాను అణగదొక్కేలా అక్రమ కేసులు పెట్టడం సరికాదు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, వాస్తవాలను రాస్తున్న 'సాక్షి'పై కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం మంచి పద్ధతి కాదు. 'సాక్షి' ఎడిటర్, విలేకరులపై పెట్టిన అక్రమ కేసుల విషయంలో పోలీసులు సైతం ఆత్మ విమర్శ చేసుకోవాలి.

– మేకపాటి విక్రమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఆత్మకూరు

అధికారం అండ.. బియ్యం దందా



ఆత్మకూరు కేంద్రంగా రేషన్‌ మాఫియా

- నెల రోజుల వ్యవధిలో రూ.కోటి విలువైన బియ్యం పట్టివేత
- ఆధిపత్య పోరుతోనే పట్టించిన వైనం
- పౌరసరఫరాలశాఖ, పోలీస్, రెవెన్యూ, విజిలెన్స్‌ అధికారులకు నెల మామూళ్లు
- దందా రాయుళ్ల మధ్య రాజీకి ఓ పోలీస్‌ ఉన్నతాధికారి ఒత్తిడి

జిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గం రేషన్‌ మాఫియాకు అడ్డాగా మారింది. అధికారం అండతో నాలుగు జిల్లాల్లో రేషన్‌ దందా సాగిస్తున్నారు. ఓ టీడీపీ కార్యకర్త ఈ మాఫియాకు డాన్‌గా వ్యవహరిస్తున్నాడు. గత ప్రభుత్వంలో నెల ప్రారంభం రోజు నుంచే ఇంటింటికి ఎండీయూ వాహనాలు వెళ్లి రేషన్‌ సరఫరా చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇందుకు భిన్నంగా బియ్యం అక్రమ రవాణా జరుగుతోంది. ఇది ఏ స్థాయికి చేరిందంటే బియ్యం దందాలో ఆధిపత్యపోరు మితిమీరి అధికారులకు ఫిర్యాదులు చేసే పరిస్థితికి వచ్చింది. అయితే పౌరసరఫరాలశాఖ, పోలీస్, రెవెన్యూ, విజిలెన్స్‌ అధికారులకు నెల మామూళ్లు అందజేస్తుండడంతో ఇలాంటి వ్యవహారాలు బయటకు రాకుండా ఇరుపక్షాల మధ్య రాజీ కుదిర్చేందుకు ఓ పోలీస్‌ అధికారి బాధ్యత తీసుకున్నారంటే అధికారుల అండదండలతో రేషన్‌ బియ్యం దందా సరి'హద్దులు' దాటుతోంది.

సాక్షి టాస్క్‌ఫోర్స్‌: జిల్లాలో రేషన్‌ మాఫియా రోజు రోజుకు విస్తరిస్తూ కోరలు చాస్తోంది. ప్రతి రోజూ ఎక్కడో ఒక చోట రేషన్‌ బియ్యం పట్టుబడుతోంది. అయితే అది కూడా స్థానికులు ఎవరైనా సమాచారం ఇస్తే విధి లేని పరిస్థితుల్లో స్పందిస్తున్న అధికారులు మొక్కుబడిగా కేసులు నమోదు చేసి, బియ్యాన్ని ఎంఎల్‌ఎస్‌ పాయింట్లకు తరలించి చేతులు దులుపుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా రేషన్‌ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్న విషయం పౌరసరఫరాలశాఖ, రెవెన్యూ, విజిలెన్స్, పోలీస్‌ అధికారులకు తెలిసినా.. ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. మొదటి వారంలోనే రేషన్‌ షాపుల్లో బియ్యం బస్తాలు ఖాళీ అయిపోతున్నాయంటే ఏ స్థాయిలో అక్రమ దందా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. అనంతసాగరం మండలం వెంగంపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త పేదల బియ్యం దందా చేస్తున్నాడు. నెల్లూరులో ఉంటూ మాఫియా డాన్‌గా ఎదిగిన సదరు చోట నేత పేదల బియ్యాన్ని బొక్కేస్తున్నాడు. తన సామ్రాజ్యాన్ని ఆత్మకూరు నియోజకవర్గం నుంచి నాలుగు జిల్లాల వరకు విస్తరించాడు. నెలనెలా రెండో వారానికే రూ.కోట్ల విలువైన రేషన్‌ బియ్యాన్ని రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. చోటా నేత దందాపై విజిలెన్స్, పోలీసులు, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలిసినా కూడా కిమ్మనకపోవడం వెనుక నెలవారీగా భారీగా ముడుపులు చేతులు మారుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



వెంగంపల్లిలో రేషన్‌ మాఫియా డాన్‌ ఏర్పాటు చేసిన గోడౌన్‌

నెల రోజుల్లోనే రూ.కోటి విలువైన బియ్యం పట్టివేత

జిల్లాలో ఒక్క ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో నెల రోజుల వ్యవధిలో రూ.కోటి విలువైన రేషన్‌ బియ్యం పట్టుబడిందంటే దందా ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఈ బియ్యాన్ని అధికారులు చిత్తశుద్ధితో పట్టుకున్నారంటే పప్పులో కాలేసినట్లే. రెండు వర్గాల మధ్య జరిగిన ఆధిపత్యపోరులో భాగంగానే పేదల బియ్యం పట్టుకున్నారు. వెంగంపల్లిలోనే బహిరంగంగా రేషన్‌ దందా నిర్వహిస్తున్నా స్థానిక పోలీసులు, రెవెన్యూ, పౌరసరఫరా శాఖ అధికారులకు తెలియదనుకుంటే పొరపాటే.

వెంగంపల్లిలో గోదాము

రేషన్‌బియ్యం దందా కొనసాగిస్తున్న సదరు డాన్‌ వెంగంపల్లిలో ఏకంగా ప్రత్యేకంగా గోదాము నిర్మించాడు. ఆత్మకూరు, బద్వేలు, ఉదయగిరి నియోజకవర్గాల నుంచి పేదల బియ్యాన్ని సేకరించి అక్కడే నుంచే దందా చేస్తున్నాడు. ప్రకాశం, కడప, గుంటూరు, తిరుపతి జిల్లాల నుంచి మాఫియా డాన్‌ రేషన్‌ బియ్యం సేకరణ చేస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు నెలకు రూ.లక్షల్లో ముడుపులు ఇస్తూ పేదల బియ్యం డీలర్ల నుంచే సేకరణ చేస్తున్నారు. 16 టైర్ల భారీ లారీల్లో 16 వాహనాల ద్వారా బియ్యం సేకరించి అక్రమ రవాణా చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. నెల్లూరు, బుచ్చిరెడ్డిపాళెంలో రైస్‌మిల్లులు లీజుకు తీసుకుని సేకరించిన బియ్యాన్ని అక్కడే నిల్వ చేసి పాలిష్‌ పెట్టి బ్రాండెడ్‌ బ్యాగుల్లో నింపి చెన్నైతో పాటు కృష్ణపట్నం పోర్టు ద్వారా విదేశాలకు పంపుతున్నాడు.

ముడుపుల మత్తులో అధికారులు

అక్రమ రవాణాకు పోలీసులు, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ, విజిలెన్స్‌ అధికారులకు రూ.లక్షల్లో ముడుపులు ఇస్తూ అతని వ్యాపారం సజావుగా సాగిస్తున్నాడనే ఆరోపణలున్నాయి. వాహనం వెళ్లే ప్రతి మండలంలో పోలీస్‌స్టేషన్‌కు నెలవారీ మామూళ్లు వెళ్తాయి. ఇక విజిలెన్స్‌ విభాగం నిద్రలో జోగుతుంది.

అధికారులను శాసిస్తున్న మండల స్థాయి నేత

అనంతసాగరం మండల స్థాయి ఓ టీడీపీ నేత రేషన్‌ మాఫియా డాన్‌కు అండగా ఉన్నాడనే ఆరోపణలున్నాయి. ఇటీవల రేషన్‌ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని స్థానిక విలేకరులు పట్టించిన సమయంలో సదరు టీడీపీ నేత పోలీస్, రెవెన్యూ అధికారులకు ఫోన్‌ చేసి అక్కడికి వెళ్లొద్దని, మీడియాను తానే మేనేజ్‌ చేస్తానని చెప్పినట్లుగా ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే అధికారులు దాదాపు రెండు గంటల పాటు అక్రమ రవాణా చేస్తున్న వాహనం వద్దకు వెళ్లేందుకు కూడా సాహసం చేయలేకపోయారు. సదరు మండల నేత సహకారంతోనే రేషన్‌ దందా నిర్విఘ్నంగా సాగుతుందనేందుకు ఈ ఘటనే ఉదహరించవచ్చు.

దందా రాయుళ్ల మధ్య రాజీ యత్నాలు

ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగే రేషన్‌ దందాలో నెల ముడుపులు తీసుకునే పోలీస్‌ శాఖ ఉన్నతాధికారి రేషన్‌ దందా రాయుళ్ల మధ్య రాజీ కోసం ఒత్తిడి తెస్తున్నారన్న ఆరోపణలున్నాయి. వ్యాపారం సజావుగా జరగకపోతే తనకు ముడుపులు రావని రాజీ కోసం పోలీస్‌ ఉన్నతాధికారి ఒత్తిడి చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అక్రమ సంపాదనే ఎమ్మెల్యే సోమిరెడ్డి లక్ష్యం

- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



శాంతమ్మ చిత్రటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కాకాణి

తోటపల్లిగూడూరు: అక్రమ సంపాదనే లక్ష్యంగా పెట్టుకొని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ముందుకు సాగుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని వరిగొండ పంచాయతీ వైఎస్సార్‌సీపీ నేత కోటా శేఖర్‌రెడ్డి మేనత్త శాంతమ్మ ఇటీవల కాలం చేయడంతో కాకాణి శనివారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం స్థానిక నేతలు, కార్యకర్తలతో కాకాణి మాట్లాడుతూ సోమిరెడ్డి, ఆయన కుమారుడు అధికారం దక్కినప్పటి నుంచి ఏ రూపంలో ఎక్కడ అక్రమ సంపాదన వస్తుందో అక్కడ తన మనుషులను పెట్టి దోచుకుంటూ అపర కుబేరులుగా మారుతున్నారని ఆరోపించారు. ప్రజాధనాన్ని ఏ విధంగా దోచుకుతిందామా అనే ఆలోచన తప్ప గ్రామాల అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. సర్వేపల్లిలో గ్రావెల్, మట్టి, ఇసుక దోపిడీ చేస్తూ సోమిరెడ్డి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఏపీ జెన్‌కోపై దాడి వెనుక సోమిరెడ్డి పాత్ర ఉందని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎక్కడ లేఅవుట్‌ వేసినా యజమానులను సర్వేపల్లి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దోచుకుంటున్నారన్నారు. సోమిరెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే సర్వేపల్లిలో జరిగిన అక్రమ గ్రావెల్, మట్టి, ఇసుక తవ్వకాలపై అనుమతులు చూపించాలన్నారు. తవ్వకాలు సక్రమేనని అనుమతులు చూపించి మీడియాతో కలిసి వస్తే సోమిరెడ్డి అవినీతిని నిగ్గు తేల్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఆయన సిద్ధమైతే తేదీ చెప్పాలని సవాల్‌ విసిరారు.

పుట్టి ధాన్యం రూ.13 వేల నుంచి రూ.15 వేలే

ప్రస్తుత ఎడగారు సాగుకు సంబంధించి ధాన్యానికి గిట్టుబాటు ధర అందక రైతులు అల్లాడిపోతున్నారని కాకాణి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ధాన్యం పుట్టి (845 కేజీలు) కనీస మద్దతు ధర రూ.20,187గా కేంద్రం ప్రకటించిందన్నారు. అయితే వ్యాపారులు, దళారులు రూ.13 వేల నుంచి రూ.15 వేలకు మించి కొనుగోలు చేయడం లేదన్నారు. తమ ప్రభుత్వంలో పుట్టి రూ.22 వేల నుంచి రూ.24 వేల వరకు అమ్ముకున్నారన్నారు. చంద్రబాబు ఏ నాడు అధికారంలోకి వచ్చినా ఇలా గిట్టుబాటు ధర అందక తాము ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొంటుంటాయని రైతులే బహిరంగంగానే విమర్శిస్తున్నారన్నారు. వరి కోతలు మరో రెండు.. మూడు వారాల్లో పూర్తి కానున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నారు. ఇటు యూరియా దొరక్క, అటు పంటకు గిట్టుబాటు ధర అందక రైతులు చితికిపోతున్నారన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి, మండల కన్వీనర్‌ ఉప్పల శంకరయ్యగౌడ్, పార్టీ నాయకులు గూడూరు విష్ణుమోహన్‌రెడ్డి, గందవరపు శ్యామలమ్మ, కోసూరు రవీంద్రయ్య, చిల్లకూరు ప్రవీణ్‌రెడ్డి, చింతరెడ్డి దశరథరామిరెడ్డి, కామిరెడ్డి మురళీరెడ్డి, కామిరెడ్డి సుబ్బారెడ్డి, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, పోలంరెడ్డి అవినాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నాకు అపాయింట్‌మెంట్‌ అవసరం లేదు



కుటుంబ సభ్యుల సమక్షంలో బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్‌ హిమాన్షు శుక్లా



నూతన కలెక్టర్‌కు బొకే అందజేస్తున్న జేసీ కార్తీక్‌

- కలెక్టర్‌ హిమాన్షు శుక్లా బాధ్యతల స్వీకరణ

నెల్లూరు (అర్బన్‌): సామాన్యులకు సైతం అందుబాటులో ఉంటా. నాకు ముందస్తు అపాయింట్‌మెంట్‌ అవసరం లేదు. ఎప్పుడైనా తనను కలిసి సమస్యలు తెలియజేస్తే.. పరిష్కరించేందుకు కృషి చేస్తానని కలెక్టర్‌ హిమాన్షు శుక్లా చెప్పారు. జిల్లా కొత్త కలెక్టర్‌గా హిమాన్షు శుక్లా శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేకంగా పంచెకట్టుతో కలెక్టర్‌ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. కలెక్టరేట్‌లో వేద పండితులు మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించారు. జేసీ కార్తీక్, కందుకూరు సబ్‌ కలెక్టర్‌ హిమవంశీ, డీఆర్వో విజయకుమార్, కలెక్టర్‌ ఏఓ విజయకుమార్‌ పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్‌ హిమాన్షు శుక్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన జీవితాన్ని రాష్ట్రం కోసం, ప్రజల కోసం త్యాగం చేసిన నెల్లూరు జిల్లా వాసి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ప్రజలకు సేవ చేస్తానన్నారు. ఎస్‌ఆర్‌ శంకరన్, అర్జున్‌రావు వంటి పెద్దలు ఈ జిల్లాలో ప్రజలతో మమేకమై కలెక్టర్లుగా పనిచేసి కలెక్టర్‌ అంటే ఇలా ఉండాలని ఒక ప్రత్యేకతను చూపారన్నారు. వారి బాటలో పయనిస్తానన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎన్‌జీఓలు అందరితో కలిసి సమన్వయం చేసుకుంటూ జిల్లా అభివృద్ధికి తన వంతు సహకారమందిస్తానన్నారు. తనకు దేవుడిచ్చిన అవకాశంగా భావించి సేవ చేస్తానన్నారు. తాను ఎక్కువ సమయం కలెక్టరేట్‌లో ఉంటానన్నారు. తనను కలవడానికి వచ్చే ప్రజలకు సీసీ అపాయింట్‌మెంట్‌ అవసరం లేదన్నా రు. నేరుగా కలెక్టరేట్‌కు వచ్చి కలవ వచ్చన్నారు. తాను కొత్త అయినప్పటికీ ఈ జిల్లా గురించి స్టడీ చేసి వచ్చానన్నారు. తాను పక్కనే ఉన్న తిరుపతి సబ్‌ కలెక్టర్‌గా, టూరిజం డైరెక్టర్‌గా, హ్యాండ్లూమ్స్‌ అండ్‌ టెక్స్‌టైల్స్‌ ఎండీగా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలో జాయింట్‌ కలెక్టర్‌గా, కోనసీమ కలెక్టర్‌గా పని చేశానన్నారు. సమాచార, పౌరసంబంధాల శాఖ సంచాలకులుగా పనిచేస్తూ నెల్లూరుకు వచ్చానన్నారు. 12 ఏళ్లుగా విధులు నిర్వర్తించిన అనుభవంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తాను తప్పులు చేస్తే మీడియా తెలపచ్చన్నారు. మంచి చేస్తే కూడా ప్రజలకు తెలపాలన్నారు. ప్రభుత్వ పరంగా సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం కావడంలో మీడియా పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉన్న మీడియా అభివృద్ధిలో గణనీయపాత్ర పోషించాలని కోరారు. నెల్లూరుకు కలెక్టర్‌గా రావడం ఆనందంగా ఉందన్నారు.

నిర్లక్ష్యానికి పరాకాష్ట

- గురుకులంలో ప్రబలిన జ్వరాలు
- బయటకు రానివ్వకుండా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యం
- గుట్టుచప్పుడు కాకుండా కొందరు విద్యార్థినులను ఇళ్లకు పంపించేశారు
- మంత్రి, అధికారుల దృష్టికి వెళ్లడంతో హడావుడిగా ఆస్పత్రికి తరలింపు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు



గురుకుల ప్రాంగణంలో మురుగు నీరు నిల్వ

ఆత్మకూరు: ఆత్మకూరులోని ఏపీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు గత వారం రోజులుగా జ్వరాల బారిన పడితే ఈ విషయాన్ని బయటకు పొక్కనియకుండా పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఆస్పత్రికి తరలించకుండా పాఠశాల వైద్య సిబ్బందితో వైద్య సేవలు అందించడం సర్వత్రా విమర్శలకు దారితీసింది. ఒకరిద్దరు జ్వరాల బారిన పడి ఉంటే సరేలే.. అనుకోవచ్చు. ఏకంగా పాఠశాలలో 40 మంది విద్యార్థులు జ్వరాలతో బాధపడుతుంటే.. పాఠశాల గదుల్లో కుక్కి పాఠశాలలోని నర్సు ద్వారా తాత్కాలిక చికిత్స చేయిస్తున్నారు. రోజు రోజుకు విద్యార్థినుల పరిస్థితి విషమిస్తుండడంతో సుమారు 20 మందిని వారి ఇళ్లకు పంపించారు. మిగతా విద్యార్థులు సైతం వాంతులు చేసుకుంటూ ఉన్నా.. పాఠశాల ప్రిన్సిపల్‌ ఈ విషయాన్ని జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లకపోవడంతో ఆమె నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. గురుకుల అధికారుల పర్యవేక్షణాధికారుల డొల్లతనం బయట పడింది. విద్యార్థులు జ్వరాల బారిన పడిన విషయం శనివారం ఒక్కసారిగా వెలుగులోకి రావడంతో జిల్లా అధికార యంత్రాంగం ఒక్కసారిగా కదిలింది. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జోక్యంతో జేసీ కార్తీక్, డీఎంహెచ్‌ఓ సుజాత, ఆర్డీఓ పావని తదితర అధికారులు పాఠశాల వద్దకు వచ్చి హంగామా చేశారు. వాస్తవానికి ఈ పాఠశాల వెనుక వైపు మున్సిపల్‌ డంపింగ్‌ యార్డు ఉంది. ప్రహరీగోడ లేకపోవడంతో అప్పుడప్పుడు పందులు సంచరిస్తూ ఉంటాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ఆవరణలో నీటి మడుగులు కట్టాయి. దీనికి తోడు పాఠశాలలో దోమలు విజృంభించాయి. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలు, హాస్టళ్ల సంరక్షణ బాధ్యత నాది అని గొప్పలు చెప్పుకునే విద్యాశాఖ మంత్రి లోకేశ్, కూటమి ప్రభుత్వ నాయకులు విద్యార్థినులు విషజ్వరాల బారిన పడినా స్పందించకపోవడం శోచనీయం. విద్యార్థులకు ఏదైనా ప్రాణపాయం తలెత్తి ఉంటే.. వారి తల్లిదండ్రులకు ఏం సమాధానం చెబుతారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు నానా హంగామా చేసి తూతు మంత్రంగా చర్యలు తీసుకోవడమే తప్ప పటిష్ట చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మూడు రోజులుగా జ్వరం



మా పాఠశాలలో చాలా మందికి జ్వరాలు ఉన్నాయి. నాకు మూడు రోజుల నుంచి జ్వరం ఉంది. ఇక్కడి వచ్చే నర్సు ఇచ్చే మందులే వేసుకుంటున్నాను. ఈ రోజు జిల్లా అధికారులు రావడంతో ఆస్పత్రికి తీసుకు వచ్చారు. చాలా మందిని ఇళ్లకు పంపించారు.

– శ్రీలత, 6వ తరగతి

మమ్మల్ని ఒకే గదిలో ఉంచారు



పాఠశాలలో జ్వరాలు వచ్చిన వారందరిని ఒకే గదిలో ఉంచారు. అందరితో కలిసి ఉంటే తోటి విద్యార్థులకు జ్వరాలకు వస్తాయని వేరుగా ఉంచామన్నారు. తలనొప్పి, జ్వరం ఎక్కువగా ఉంది. ఇప్పుడు అస్పత్రిలో చేర్పించడంతో డాక్టర్లు చికిత్స చేస్తున్నారు. జ్వరంతో బాధపడుతున్న కొందరు వాంతులు కూడా చేసుకున్నారు.

– నసీమ, 10వ తరగతి

మా ఊరు ఖాళీ చేయబోం

ఉలవపాడు: ప్రభుత్వం భూసేకరణకు ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా.. తాము మాత్రం మా ఊరు నుంచి ఖాళీ చేసి వెళ్లబోమని కరేడు పంచాయతీ ఉప్పరపాళెం గ్రామస్తులు నిర్ణయం ప్రకటించారు. ఈ మేరకు శనివారం గ్రామ తీర్మానాన్ని బ్యానర్‌ రూపంలో ప్రకటించి గ్రామ పొలిమేరలో ఫ్లెక్సీగా ఏర్పాటు చేశారు. గ్రామ సభలో చేసిన తీర్మానం ప్రకారం తమ భూములు, ఇళ్లు ఇవ్వకూడదని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఇండోసోల్‌ కంపెనీకి పంటలు పండని బీడు భూములు ఇవ్వాలని, తమ భూములు ఇవ్వబోమని చెప్పారు. తాము ఇక్కడ స్వేచ్ఛగా జీవిస్తున్నామని, తమను తరలించడం అన్యాయమని నినాదాలు చేశారు. తమ భూములను కాపాడాలని అంబేడ్కర్‌ విగ్రహానికి వినతిపత్రం అందించారు.



ఊరు ఖాళీ చేయమని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ



పత్రిక స్వేచ్ఛను కాపాడాలి

ప్రజాస్వామ్య దేశాల్లో పత్రికలే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తాయి. ప్రభుత్వ వ్యతిరేక వార్తలు రాస్తున్నారంటూ పత్రికల స్వేచ్ఛకు భంగం కలిగించడం ఏ ప్రభుత్వానికీ తగదు. రాష్ట్రంలో తమకు వ్యతిరేకంగా కథనాలు ప్రచురిస్తున్నారంటూ సాక్షి మీడియా, సంస్థ ఎడిటర్‌పై కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించడం దారుణం. వీటిని ప్రతి ఒక్కరూ ఖండించి.. పత్రిక స్వేచ్ఛను కాపాడాలి.

– సందానీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, ఆత్మకూరు



గొంతు నొక్కాలనుకోవడం అర్థరహితం

మీడియా గొంతు నొక్కేందుకు కూటమి ప్రభుత్వం పూనుకోవడం అర్థరహితం. ప్రజల పక్షాన సాక్షి మీడియా నిలుస్తూ వారికి అండగా ఉంటోంది. అయితే ప్రభుత్వం వీరిపై, అందులో పనిచేసే ప్రతినిధులపై అక్రమ కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదు. మీడియా గొంతు నొక్కే చర్యలను ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. లేని పక్షంలో తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.

– గంగపట్నం రమణయ్య, జిల్లా కార్యదర్శి, ఏపీ రైతు సంఘం




లారీ ఢీకొని యువకుడి దుర్మరణం

నెల్లూరు(క్రైమ్): లారీ ఢీకొనడంతో వాహనచోదకుడు మృతి చెందిన ఘటన నెల్లూరులోని జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. తోటపల్లి గూడూరు మండలం ఈదూరుకు చెందిన మహేష్ (26) ఆటోనగర్‌లోని వెంకటేశ్వర వైర్ ప్రొడక్ట్స్ షాపులో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో షాపులో పనులను శుక్రవారం రాత్రి ముగించుకొని జాతీయ రహదారి మీదుగా బైక్‌పై ఇంటికి బయల్దేరారు. మెడికవర్ హాస్పిటల్ సమీపంలోని పెట్రోల్ బంక్ వద్దకొచ్చేసరికి కావలి వైపు వెళ్తున్న గుర్తుతెలియని లారీ వేగంగా ఢీకొంది. ఆయన కిందపడటంతో తొక్కుకుంటూ వెళ్లిపోయింది. ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన్ను హైవే మొబైల్ సాయంతో చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. అనంతరం కుటుంబసభ్యులకు ఫోన్లో సమాచారం అందించారు. జీజీహెచ్‌కు చేరుకున్న వారు కన్నీరుమున్నీరయ్యారు. అక్కడ చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందారు. దీనిపై నార్త్ ట్రాఫిక్ పోలీసులకు మృతుడి భార్య సుష్మ ఫిర్యాదు చేశారు. మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు.

పొదలకూరు నిమ్మ ధరలు

పెద్దవి	: రూ.40
సన్నవి	: రూ.25
పండ్లు	: రూ.15



మధ్యవర్తిత్వంతో ఇరుపక్షాలకు ప్రయోజనం



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్



హాజరైన న్యాయమూర్తులు, లాయర్లు

• జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్

నెల్లూరు (లీగల్): కోర్టు కేసులకు సంబంధించి మధ్యవర్తిత్వం ద్వారా ఇరుపక్షాలకు జాతీయ లోక్ అదాలత్‌లో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. నెల్లూరులోని జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం నిర్వహించారు. దీన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. కక్షిదారులు రాజీపడి వస్తే లోక్ అదాలత్‌లో సత్వర న్యాయాన్ని అందిస్తామని వివరించారు. కేసుల పరిష్కారానికి కృషి చేసిన వివిధ శాఖలు, న్యాయాధికారులు, న్యాయవాదులకు కృతజ్ఞతలను తెలియజేశారు. కక్షిదారులకు భోజన సదుపాయాన్ని కల్పించారు. ఏఎస్పీ సౌజన్య, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, విద్యుత్‌శాఖ విజిలెన్స్ సీఐ ఆంజనేయులురెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

8920 కేసులకు పరిష్కారం

జాతీయ లోక్ అదాలత్‌లో 8920 కేసులను పరిష్కరించి.. లబ్ధిదారులకు రూ.7,86,44,647 మేర చెల్లించారు. కోవూరులో 142, కావలిలో 96, ఆత్మకూరులో 69, ఉదయగిరిలో 62, గూడూరులో 45, కోటలో 47, నాయుడుపేటలో 63, సూళ్లూరుపేటలో 64, వెంకటగిరిలో 100 కేసులు పరిష్కారమయ్యాయి.

ఆరు ప్రత్యేక బెంచ్‌లు

నెల్లూరులోని వివిధ కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ కేసుల పరిష్కారానికి గానూ ఆరు ప్రత్యేక బెంచ్‌లను ఏర్పాటు చేశారు. ప్రిసైడింగ్ అధికారులుగా న్యాయమూర్తులు తేజోవతి, శ్రీనివాస్, స్వాతి, శారదారెడ్డి, అబ్దుల్ రెహ్మాన్, నిషాద్ నాజ్ వ్యవహరించి 8195 కేసులను పరిష్కరించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వాణి పర్యవేక్షించారు. ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.9 కోట్ల బకాయిల వసూలు

నెల్లూరు(బారకాసు): జాతీయ లోక్ అదాలత్ ద్వారా నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తి, కుళాయి పన్ను బకాయిదారులు, ట్రేడ్ లైసెన్స్‌ల రూపేణా రూ.1,09,05,045 వసూలయ్యాయని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దీర్ఘకాలంగా బకాయిలున్న 1500 మందికి నోటీసులను జారీ చేయగా, 700 మంది హాజరయ్యారని వివరించారు. వీరిలో 300 మంది పన్నుల బకాయిలను చెల్లించగా, మిగిలిన 400 మంది మరో అవకాశాన్ని కోరారని చెప్పారు. తదుపరి నిర్వహించనున్న లోక్ అదాలత్‌లో వీటిని చెల్లించాల్సిందిగా సూచించామన్నారు. హాజరుకాని వారికి మరోసారి నోటీస్‌ను జారీ చేసి క్రిమినల్ కేసును నమోదు చేస్తామని వివరించారు. ఇంజినీరింగ్ విభాగ ఎస్‌ఈ రామ్మోహన్‌రావు, సిటీ ప్లానర్ హిమబిందు, ఈఈ శేషగిరిరావు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేటి నుంచి గంధ మహోత్సవాలు

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలోని హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గాలో గంధ మహోత్సవాలు ఆదివారం ప్రారంభంకానున్నాయని దర్గా ఈఓ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫకీర్ సాహెబ్ ఇంటి నుంచి గలేఫాలను ఆదివారం రాత్రి తీసుకొచ్చి అమ్మాజాన్, అబ్బాజాన్ సమాధులపై కప్పడంతో మహోత్సవాలు ప్రారంభంకానున్నాయని చెప్పారు. చంద్రవంకను పుష్పాలతో సోమవారం అలంకరించనున్నామని పేర్కొన్నారు. హజరత్ ఖాజానాయబ్ రసూల్, దొరసానమ్మ గంధ మహోత్సవాన్ని 18న, చిరాగా ఉత్సవాన్ని 19న, మరుసటి రోజు నిర్వహించనున్న తహలీల్ ఫాతేహాతో కార్యక్రమాలు ముగియనున్నాయని వివరించారు. భక్తులు తరలిరావాలని కోరారు.

ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

• రాగి తీగ చోరీ



మనుబోలు: ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి రాగి తీగను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన మనుబోలు పడమర డొంక సమీపంలో చోటుచేసుకుంది. రైతు నూతనపాటి పార్థసారథి పొలంలో ఘటన జరిగింది. దీనిపై పోలీసులకు ఏఈ అనిల్‌కుమార్ శనివారం ఫిర్యాదు చేశారు. దీని విలువ సుమారు రూ.80 వేలుంటుందని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోను ఢీకొన్న బస్సు

• ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, ఇద్దరు గాయపడిన ఘటన మండలంలోని ముంబై రహదారిపై శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ముంబై రహదారిపై రామచంద్రారెడ్డినగర్ వద్ద కూల్‌డ్రింక్‌ను ఆటో డ్రైవర్ తాగి వాహనాన్ని ఉన్నట్టుండి నెల్లూరువైపు తిప్పారు. ఇదే సమయంలో బద్వేలు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ప్రమాదంలో ఆటో డ్రైవర్ నారాయణ (40) అక్కడికక్కడే మృతి చెందగా, అందులో ఉన్న ఇద్దరు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం బుచ్చిరెడ్డిపాళెం సీహెచ్‌సీకి.. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం నెల్లూరు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కండలేరులో 45.07 టీఎంసీలు



రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం నాటికి 45.07 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఈఈ గజేంద్రరెడ్డి తెలిపారు. సోమశిల నుంచి కండలేరుకు 9600 క్యూసెక్కుల నీరు చేరుతోందని చెప్పారు. కండలేరు నుంచి సత్యసాయి గంగకు వెయ్యి, పిన్నేరుకు 20, లోలెవల్‌కు 40, హైలెవల్‌కు 100, మొదటి బ్రాంచ్ కాలువలకు 15 క్యూసెక్కులను విడుదల చేస్తున్నామని వివరించారు.

ఉద్యోగం పేరిట టోకరా

నెల్లూరు(క్రైమ్): ఉద్యోగం పేరిట ఓ మహిళను మోసగించిన ఘటనలో నిందితులపై కేసును వేదాయపాళెం పోలీసులు శనివారం నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. ఆర్టీఏ కార్యాలయ సమీపంలో నివాసం ఉంటున్న శైలజ బీటెక్ చదివి ఉద్యోగం కోసం యత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో తెలిసిన వారి ద్వారా బీవీనగర్‌లోని ఓ జాబ్ కన్సల్టెన్సీ ప్రతినిధులు రామకృష్ణ, అజితను సంప్రదించారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగమిప్పిస్తామని.. నెలకు రూ.35 వేలు జీతం, ల్యాప్‌టాప్ ఇస్తారని నమ్మించి ఆమె నుంచి పలు దఫాలుగా రూ.2.69 లక్షలను తీసుకున్నారు. ఉద్యోగానికి సంబంధించిన ట్రైనింగ్‌ను సైతం ఆమె చెన్నైలో రెండు నెలల పాటు పొందారు. నగదు తీసుకొని నెలలు గడుస్తున్నా, ఉద్యోగమిప్పించకపోవడంతో ఇటీవల వారిని నిలదీయగా చంపుతామని బెదిరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్:	రూ.148
లేయర్	రూ.115
బ్రాయిలర్ చికెన్:	రూ.269
స్కిన్‌లెస్ చికెన్:	రూ.286
లేయర్ చికెన్:	రూ.195



సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

DIRECT FINAL YEAR

■ 10th / Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, BLIS, M.A, M.Com, MSC, MCA, MBA,MLIS Dip,B.Tech,M.Tech,M.Phil, Ph.D., BNYS, BPT: ✆ 90300 30125. [T-1990]

REAL ESTATE

■ ఇస్కాన్ సిటీలో ప్లాట్లు, నెల్లూరు నగరం చుట్టుప్రక్కల పొలములు, ఇండ్లు, స్థలములు, అపార్ట్‌మెంట్స్, ఫామ్‌హౌస్‌లు తక్కువ ధరకే అమ్మకమునకు కలవు. సంప్ర॥ 98664 35396 [NA-200]

■ స్పాట్ క్యాష్ తో కనుపర్తిపాడు, పడారుపల్లి, కొండాయపాలెం, కల్లూరుపల్లి, బి.వి నెల్లూరు, కాకుటూరు, B.V.నగర్ ఏరియాలలో అన్ని లే అవుట్ల నందు ప్లాట్‌లు కొన. 98494 89529 [NA-11364]

FLAT FOR SALE

■ 3BHK Apartment for sale in SR Homes, Haranathapuram, Nellore area - 1350 square feet with car parking. contact : 98488 87235. [NA-3075]

■ నెల్లూరు, బొల్లినేని హాస్పిటల్ ఎదురుగా ఉన్న ధీరజ్‌హైట్స్ అపార్ట్‌మెంట్, B-బ్లాక్ నందు 2nd ఫ్లోర్‌లో 1585 sft, 3BR ఫ్లాట్ అమ్మబడును. 7013332153, 9701515664. [NA-11370]

■ Apartment for sale. టెక్కేమిట్ట, నెల్లూరు RTC బస్టాండ్‌కు దగ్గర 1st ఫ్లోర్ డబుల్ బెడ్‌రూమ్ తూర్పు ఫేసింగ్ ఫ్లాట్ అమ్మబడును. ధర 42 లక్షలు. 9666767795, 9966256008. [NA-24391]

HOUSE FOR SALE

■ నెల్లూరు రామలింగాపురం ముత్యాల పాలెంలో 9 అంక॥ స్థలంలో 3 ఫ్లోర్లు ఇల్లు గ్రౌండ్ ఫ్లోర్ 8 అంక॥ 1వ ఫ్లోర్ 8అంక॥ 2 వ ఫ్లోర్ 5అంక॥ సొంత్‌పేస్ ఇల్లు అమ్మబడును. 8790220322. [SCA25008086]

LEASE/SALE

■ నెల్లూరు మినీ బైపాస్ రోడ్‌లో 3500 Sft + 1100 Sft Deck. Sale/ Lease ఇవ్వబడును. Huge Parking place for Hospital / Showrooms. Contact : 9949055277. [NA-5603]

PLOT FOR SALE

■ Commercial Plot for Sale: at Virtusa Bhavishya Nidhi 100. ank, Nellore to bombay highway Cell : 9989154359 [HA-15519]

■ ప్రముఖ ఇండస్ట్రియల్ కారిడార్ నెల్లూరు గ్రీన్‌ఫీల్డ్ Airport దగదర్తి దగ్గర, కావలి హైవేకి సమీపంలో, కమర్షియల్ ప్లాట్స్ తక్కువ ధరలో లభించును. సెల్ : 93912 42161 [NA-7122]

■ అం॥ 19 వేలు. పొదలకూరు శ్రీనివాస గ్రీన్ సిటీ DTCP Layout లెమన్ మార్కెట్ రోడ్ 58 అం॥, 65 అం॥ 2 ప్లాట్లు ప్రతి ప్లాటుకి E / W రోడ్స్, కరెంటు. సెల్ : 9849167798. [NA-7128]

■ నారాయణ హాస్పిటల్ దగ్గర 2BHK, పార్థసారధి No. 17, గుండ్లపాళెం రోడ్ బిట్, సిరి లేబెట్ No. 145, సత్యంజీ No. 501, MG బ్రదర్స్ ఫ్లాట్ No.98 అమ్మ॥ 98664 10052. [NA-7123]

■ దనలక్ష్మీపురం, కలివెలపాలెం రోడ్డు, Sai Avenue Layoutలో 25 అంకణములు (30×60) North Fash Face ప్లాట్ అమ్మబడును. సంప్ర॥ 93955 94333, 93926 95940. [NA-24368]

■ ప్లాట్‌లు అమ్మబడును. మీరు మీ భవిష్యత్తు కోసం, మీ పిల్లల కోసం పెట్టుబడి పెట్టే ఆలోచన ఉందా? రోజులు వృధా చేయవద్దు. ఆలోచించండి. మా వద్ద ప్లాట్లు కొనండి. 5 సంవత్సరాల తరువాత రెట్టింపు ధర పొందండి. సెల్:6281411178, 9121452347 [NA-7129]

FOR SALE

■ BSNL POSTAL HOUSING SOCIETY Residential and Commercial Sites near Bengaluru International Airport. Rs:1400/- per sqft Bang on 8 Lane (330 feet Ring road) Booking Open for General public Call: 90715 34000 [QA-2295]

■ ట్రంక్‌రోడ్డులోని ఇండియా ఫిల్మ్‌హౌస్ షాపు (19 అంకణములు) గ్రౌండ్ ఫ్లోర్ వరకు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్ : 77803 80268, 93926 95940. [NA-24385]

LAND FOR SALE

■ Land for Sale: 20.4 ఎకరాల పొలం వెంటనే అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10కిలోమీటర్లు, చెన్నై రోడ్ సంప్ర: 9444174822, 9840037133, 7904825478 [HA-16078]

RENT / LEASE

■ గోడౌన్ (Godown) లీజుకు కలదు హరనాదపురం, NH16కి దగ్గరలో 3600 Sqft. ఏ రకమైన వస్తువులు భద్రపరచుటకు బాడుగకు ఇవ్వబడును. 98489 20567, 94909 59859 [NA-24366]

■ నెల్లూరు, సుబేదార్ పేట, మధుర స్వీట్స్ పక్కన గ్రౌండ్ ఫ్లోర్ & 1వ ఫ్లోర్ మొత్తం 2350 sft. బ్యాంకులకు షోరూంలకు & ఆఫీసులకు పార్కింగ్ సౌకర్యంతో బాడుగకు ఇవ్వబడును. 8500094888. [SCA25008040]

RE-WANTED

■ 3BHK (2nd Sales) Flat Requires in & Around nellore Town For Purchase Spot Registration Owners Only Contact 9440583423. [NA-909]

TO-LET

■ నెల్లూరు కౌంట్ ఆఫీస్ సెంటర్‌లో శ్వేత టవర్స్ 3వ ఫ్లోర్ (2000 చ.అ) ఆఫీసులకు, సంస్థలకు కోచింగ్ సెంటర్లకు & జిమ్‌లకు బాడుగకు కలదు. 9963397554, 9003982718 [NA-7127]

SERVICES

■ బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి: 2347011. [NA-5591]

■ PM సూర్య ఘర్ సోలార్ రూఫ్ టాప్ సిస్టమ్స్‌ను మార్కెటింగ్ చేయుటకు జిల్లాలో మండలాలవారీగా ఏజెంట్స్ (P/F) మరియు డీలర్స్(ఫుల్ టైం)కు ఆహ్వానం వివరాలకు సంప్ర:సెల్.9059326696 [SCA25007667]

FOR SALE

■ మా వద్ద నాణ్యమైన నెం.1 క్వాలిటీ కర్నూలు సోనా మసూరి రైస్ ఆర్డర్ పై డెలివరి ఇవ్వబడును. 1 బ్యాగ్ 1300/-, సంప్రదించండి. 91335 43962,93461 15780. [NA-7130]

GOLD FINANCE

■ MVS Gold బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి కొనబడును. Opp. సాయిబాబా గుడి, వేదాయపాళెం, Nlr. 9346332303, 9281458813. [NA-11372]

■ బ్యాంకులలో వివిధ తాకట్టు సంస్థలలో ఉన్నవి బంగారు వేలం సమయానికి విడిపించి మార్కెట్ ధర ప్రకారం స్పాట్ క్యాష్ ఇవ్వబడును. సెల్ : 98851 82772, 62813 46878 [V- 6813]

ప్రకటన గోరంత
స్పందన కొండంత

WANTED

■ Granite Block Marker required at Madanapalli. 9844030831, kandoi@indiagranite.com [HA-15522]

■ Wanted Staff, Marketing Executives (M) 10, Tele callers (F) 6, Wardens (M&F) - 4, Cell: 8790902737, 6300686382 [NA-7107]

■ Wanted Tally Accountant (Male) 4 Years Experience. with computer knowledge & Accounts. Contact : 89857 17076, 79815 40612. [NA-5600]

■ Required HR Cum Admin Manager for Manufacturing Company at Nindra, Chittoor Dist UG / PG with Min.12yrs Exp, Role: HR, Compliances,Liasoning,Admin, EMail:hr@tyromerindia.com [SCA25008137]

■ Wanted Cement Marketing : Age 25 to 30 'M' with Degree, Minimum Exp 2 - 3 Years in Sales and Dealer Approach for Cement Products (Nellore & Tirupathi Dist's) Contact: Mr.Madhavan, Ph : 8489667782 [SCA25008125]

■ Wanted Male Marketing Incharges and Vice Principals Qualification Any Degree, Age Limit: 25 to 45 Years. Salary: 15000/- to 25000/- Working Location: Master Minds College, Nellore. Contact: 92487 33309 [G-6180]

■ న్యూ శాంతి స్వీట్స్ & బేకరీ, చిల్డ్రన్స్ పార్క్ రోడ్, నెల్లూరు వారికి సేల్స్‌మెన్స్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. (Full Time / Part Time) Cell : 99895 33077 [NA-7121]

■ KTM బైక్ షోరూం నందు పనిచేయుటకు Exp. కలిగిన సర్వీస్ అడ్వైజర్స్ కం కంప్యూటర్ ఆపరేటర్స్ కా॥బయోడేటాతో సంప్ర॥ Opp. HDFCబ్యాంక్,వేదాయపాళెం,Nlr.7013569269 [NA-922]

■ Thredz IT సంస్థ కోవూరు నందు పని చేయుటకు వంటవారు మరియు లేడీ వార్డెన్ కావలెను. వివరముల కొరకు సంప్రదించండి. సెల్ : 9866111223 [NA-11369]

■ రాజరాజేశ్వరి ఆటో ఫైనాన్షియర్స్ వేదాయపాళెం SBI ఎదురుగా, నిప్పో సెంటర్ నెల్లూరు నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం : 14000/– 9440009212 [NA-7126]

■ టెక్కేమిట్ట ప్రాంతంలో రోజు 2గంటలు బాత్‌రూం క్లీనింగ్ చేసే దానికి 30సం॥లోపల వయస్సు ఉండే లేడీస్ కావలెను.జీతం .8000/- సంప్ర: 93926 95940, 9398644232. [NA-24316]

■ ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో బిజినెస్ అసోసియేట్ లీడర్‌గా నెల్లూరు జిల్లాలో పని చేయుటకు (స్త్రీ / పురుషులు) కావలెను. విద్యార్హత : టెన్త్‌క్లాస్. సంప్ర॥ 99591 32896. [NA-206]

■ ఓపి, రిసెప్షన్‌కు 10th, ఇంటర్, డిగ్రీ చదివిన లేడి స్టాఫ్ కావలెను. కస్తూరిబా హాస్పిటల్, సండే మార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు. సెల్ : 9491922489. [NA-24390]

■ నెల్లూరు చిల్డ్రన్స్ పార్కు దగ్గర శ్రీ భవాని గెస్ట్ ఇన్ నందు పని చేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. జీతం : 10,000 /- వయస్సు 25 సం॥ల లోపు వున్నవారు. 97019 17685 [NA-214]

■ మీరు వున్నా చోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తు ప్రముఖ గ్లోబల్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించవచ్చు (పార్ట్ /ఫుల్ టైం). 100% ఎటువంటి ఫీజులు ఉండవు. ఫోన్: 97015 05819 [SCA25007974]

■ హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను చంటిపిల్లలను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి ఫుడ్ జీ : 18K. Ph: 9640468899, 9640258899 [SCA25008061]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ:15 వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.8317512135 [HA-16139]

■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ వార్డెన్స్, లేడీ కేర్‌టేకర్స్, నర్సులు, కాంపౌండర్స్,వాచ్‌మెన్స్, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్, భార్యాభర్తలు కావలెను. 8985114453/ 9391036931 [HA-16042]

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం:20-25,000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671 [B-1272875]

■ శ్రీ దక్షిణామూర్తి టెక్స్‌టైల్స్, మినీబైపాస్ రోడ్డు, నెల్లూరు నందు పని చేయుటకు కార్ డ్రైవింగ్‌లో అనుభవం గల సేల్స్‌మెన్ & సేల్స్ బాయ్స్, సేల్స్‌గర్ల్స్ కావలెను. ఆకర్షణీయ జీతం+కమీషన్ ఇవ్వబడును. 94411 32023 [NA-207]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (TG NO-1) నాగోల్ Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు /పేషెంట్ల సేవ వంట/ఇంటిపని బేబీకేర్ కై M/F వర్కర్స్ కా॥. భో+వ+జీతం: 16–18 వేలు. 9063172213/9281452763 [SCA25007954]

■ రామకృష్ణ గ్రూప్ (AP NO-1), VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీ కేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీ 16-18 వేలు. ఏజెంట్ల కమీషన్ 5000/- ✆ 82475 00574, 92814 52845. [B-1280520]

■ సూళ్లూరుపేటలో ప్రముఖ కాఫీపరిశ్రమకు19-40సం॥మధ్యగలప్యాకింగ్ & ఆఫీస్ బాయ్స్, బుల్ డ్రైవర్స్ కావ లెను. రూమ్, క్యాంటీన్ సౌకర్యం కలదు. 8142761777, 9298011777 [SCA25008036]

■ నెల్లూరులోని ప్రముఖ వెజిటేరియన్ రెస్టారెంట్ నందు 1. అసిస్టెంట్ మేనేజర్ (ఏదైనా రెస్టారెంట్లో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేసిన అనుభవం) 2. సూపర్‌వైజర్ మరియు సప్లయర్స్ (హోటల్లో పనిచేసిన అనుభవం) Qly : డిగ్రీ, ఇంటర్. Cont : 8985717076, 9701335689. [NA-5599]

■ మీకు రియల్ ఎస్టేట్ రంగంలో రాణించాలని ఉందా? ఐతే ఈ గొప్ప అవకాశం మీకోసమే యువతి, యువకులు, ఎంప్లాయిస్ & రిటైర్డ్ ఎంప్లాయిస్ ఎవరైనా సరే నెల్లూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు అవకాశం. నెలకి 1,00,000/– వరకు సంపాదించుకోగలరు. సంప్ర: 90082 69961 [NA-24387]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

గాలికుంటు టీకాలేయించాలి

• కలెక్టర్ హిమాన్షు శుక్లా



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

నెల్లూరు(అర్బన్): జిల్లాలోని పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా నివారించేందుకు గానూ టీకాలను సోమవారం నుంచి వేయించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. దీనికి సంబంధించిన పోస్టర్లను కలెక్టరేట్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. టీకాలను వచ్చే నెల 15 వరకు వేయనున్నారని చెప్పారు. నాలుగు నెలలు దాటిన గేదెలు, ఆవులకు టీకాలను పాడి రైతులు తప్పక వేయించాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పంచాయతీరాజ్ ఇంజినీర్లు, ఉద్యోగులకు ఆటల పోటీలను ఉత్సాహంగా శనివారం నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్, చెస్, క్యారమ్స్, రింగ్‌బాల్, పరుగు పందెం పోటీలు హోరాహోరీగా సాగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కోటేశ్వరరావు మాట్లాడారు. నిత్యం పని ఒత్తిడిలో సతమతమయ్యే ఉద్యోగులకు ఆటలతో ఉపశమనం లభిస్తుందని వివరించారు. ఇంజినీర్స్ డేను పురస్కరించుకొని నగరంలోని జెడ్పీ కార్యాలయంలో ఈ నెల 15న నిర్వహించనున్న కార్యక్రమంలో విజేతలకు బహుమతులను అందజేయనున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజినీర్ల సంఘ జేఏసీ చైర్మన్ బాబూరావు, జనరల్ సెక్రటరీ ఖాదర్‌మస్తాన్, ఇంజినీర్లు సత్యనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, నెల్లూరు డివిజన్‌కు చెందిన సుబ్బరాజు, రమణయ్య, సుమన, పీఆర్ డిప్లొమా ఇంజినీర్ల సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రియాజ్ అహ్మద్, సుధాకర్ రావు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో విఫలం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నేతలు

ఉదయగిరి రూరల్: సూపర్ సిక్స్.. సూపర్ హిట్ కార్యక్రమాలతో ప్రజలను మభ్యపెడుతున్న కూటమి ప్రభుత్వం.. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చలపతిశర్మ ఆరోపించారు. రణభేరి ప్రచార యాత్రను సోమవారం నుంచి నిర్వహించనున్న నేపథ్యంలో యూటీఎఫ్ నేతలు, సభ్యులతో పట్టణంలోని సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఆర్సీ, ఐఆర్, డీఏలు తదితర బకాయిలను చెల్లించకపోవడం తదితర సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రణభేరి ప్రచార యాత్రను ఈ నెల 19 వరకు నిర్వహించనున్నామని వెల్లడించారు. ఉదయగిరిలో ఈ నెల 17న చేపట్టనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే చలో విజయవాడ కార్యక్రమాన్ని ఈ నెల 25న చేపట్టనున్నామన్నారు. తొలుత పోస్టర్లను ఆవిష్కరించారు. యూటీఎఫ్ నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, నాయబ్, తిరుపతయ్య, సుబ్బారెడ్డి, హనీఫ్, శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, మున్నా, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, నస్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా ఊంజల్‌సేవ





రాపూరు: మండలంలోని పెంచలకోన క్షేత్రంలో పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవికి ఊంజల్‌సేవను శాస్త్రోక్తంగా శనివారం నిర్వహించారు. ఉత్సవమూర్తులను అలంకార మండపంలోకి తీసుకొచ్చి అక్కడ తిరుచ్చిపై కొలువుదీర్చారు. ఆభరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం సహస్రదీపాలంకరణ మండపంలో ఊంజల్‌సేవను నేత్రపర్వంగా నిర్వహించారు. నిత్య కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని ఉదయం జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.